
# సత్వర న్యాయం.. బీఎన్ఎస్ లక్ష్యం

## భారతీయ న్యాయ (రెండవ) సంహిత-2023

**బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు కాలం చెల్లింది. దేశంలో పాత చట్టాలు భారతీయ శిక్షాస్మృతి (1880), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (1872), క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ (1973) స్థానంలో కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అనే కొత్త చట్టాలు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. కొత్త చట్టాలను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పలు మార్పులు, చేర్పులు చేశారు. అవసరం లేని పదాలను తొలగించారు. పాత చట్టాలను ప్రక్షాళన చేశారు. కొత్త చట్టాల అమలుతో నిబంధనలు, సెక్షన్లు మారాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మార్పులు చేసిన అంశాలు సంక్షిప్తంగా....**



- 1834లో అప్పటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం మొదటి లా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చైర్మన్‌గా లార్డ్ థామస్ బాబింగ్టన్ మెకాలే వ్యవహరించారు. ఈ లా కమిషన్ ముఖ్య లక్ష్యం భారత్‌లో న్యాయపరిధి, అధికారం, అప్పట్లో పనిచేస్తున్న కోర్టుల నిబంధనలు, పోలీసు వ్యవస్థ, భారత్‌లో అమల్లో ఉన్న చట్టాలను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం. ఈ కమిషన్ అప్పటి ప్రభుత్వానికి వివిధ చట్టాలపై సలహాలు, సూచనలు అందించింది. వీటిల్లో ముఖ్యమైంది 'ఇండియన్ పీనల్ కోడ్' (భారతీయ నేర న్యాయ చట్టం). దీన్ని బ్రిటిష్ ప్రభుత్వం 1860లో అమల్లోకి తెచ్చింది. అప్పటినుంచి ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు చేర్పులతో ఇప్పటివరకు ఇది మనదేశంలో అమలవుతుంది.
- ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ క్రిమినల్ చట్టాలను సమీక్షించి, వీటిల్లో అవసరమైన మార్పులు చేర్పులను చేయడం ద్వారా శాంతి భద్రతలను మరింత పటిష్టం చేయాలని, తద్వారా న్యాయ సంబంధ విధానాలను మరింత సరళీకృతం చేయాలని ఆ విధంగా చేసిన మార్పులు సామాన్యునికి సుఖమయ జీవితానికి హామీగా ఉండగలవని ప్రభుత్వం భావించింది. అంతే కాదు, అమల్లో ఉన్న చట్టాలు వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా, సామాన్యుడికి సత్వర న్యాయం అందించేవిగా ఉండాలని కూడా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో వర్తమాన అవసరాలు, ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని విభిన్న భాగస్వాములను సంప్రదించి, పౌరులే కేంద్రంగా వారికి భద్రమైన జీవితం స్వేచ్ఛకు విఘాతం కలగని రీతిలో చట్ట నిర్మాణం కొనసాగించడానికి ఉపక్రమించింది.
- ఈ నేపథ్యంలో భారతీయ నేరన్యాయ చట్టం (ఇండియన్ పీనల్ కోడ్) స్థానంలో సరికొత్త చట్టాన్ని అమల్లోకి తేవాలని ప్రతిపాదించిన ప్రభుత్వం ఇందుకోసం నేరాలు, శిక్షలకు సంబంధించి నిబంధనలను క్రమబద్ధం చేయాలని నిర్ణయించింది. స్వల్ప నేరాలకు (పెట్టీ కేసులు) సామాజిక సేవను శిక్షగా విధించే నిబంధనను ఇందులో చేర్చాలని తొలిసారి ప్రతిపాదించడం ఈ క్రమబద్ధీకరణలో భాగమే. మహిళలు, పిల్లలు, హత్య, రాజ్య వ్యతిరేక నేరాలకు ఇందులో అధిక ప్రాధాన్యత నిచ్చింది. కొన్ని నేరాలను స్త్రీపురుషులనే తేడాలేకుండా సమానంగా పరిగణించింది. వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాద కార్యకలాపాలు, తీవ్రవాదానికి సంబంధించిన కొత్తతరహా నేరాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు నివారక శిక్షలను (deterrent punishments) అమల్లోకి తెచ్చింది. సాయుధ తిరుగుబాటు, విధ్వంసక, వేర్పాటువాద లేదా దేశ సార్వభౌమత్వం, ఐక్యతకు భంగం కలిగించే కార్యకలాపాలను కూడా ఈ చట్టంలో చేర్చారు. వివిధ రకాల నేరాలకు తగిన విధంగా జరిమానాలు, శిక్షలను పొడిగించారు. వీటన్నింటితో కూడిన బిల్లును 'భారతీయ న్యాయ సంహిత2023' పేరుతో లోక్‌సభలో 2023, ఆగస్టు 11న ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే దాన్ని ఉపసంహరించుకొని స్టాండింగ్ కమిటీ పరిశీలించి చేసిన కొన్ని సిఫారసులను ఇందులో చేర్చి భారతీయ న్యాయ(రెండవ)సంహిత2023 పేరుతో డిసెంబర్ 12న ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 2023, డిసెంబర్ 25న ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు.సెక్షన్106(2) మినహాయించి (నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ వ్యక్తి మరణానికి కారణం కావడం) భారతీయ న్యాయ సంహిత 2023లోని నిబంధనలు 2024, జులై 1నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది.

**బిల్లులోని ముఖ్యాంశాలు**

- ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని చాలా అంశాలను భారతీయ న్యాయ (రెండవ) సంహిత 2023లో కొనసాగించారు. ఇందులో సామాజిక సేవ అనే కొత్త శిక్షను చేర్చారు. రాజద్రోహం స్థానంలో దేశ సార్వ భౌమాధికారం, ఐక్యత, సమగ్రతలకు ప్రమాదం వాటిల్లజేసే నేరాలకు సంబంధించి చట్టాలను పొందుపరిచారు. బీఎన్ఎస్2 ఉగ్రవాదాన్ని నేరంగా పరిగణిస్తుంది. ఉగ్రవాదాన్ని దేశ సమగ్రత, భద్రత లేదా ఆర్థిక భద్రతకు, ఐక్యతకు భంగం కలిగించేదిగా నిర్వచించారు. ప్రజలపై జరిపే ఉగ్రదాడులను కూడా ఇందులో చేర్చారు. వ్యవస్థీకృత నేరాన్ని అపరాధంగా పరిగణిస్తారు. కిడ్నాప్, బలవంతపు వసూళ్లు, క్రైమ్ సిండికేట్ కోసం పాల్పడే సైబర్ నేరాలు ఈ వ్యవస్థీకృత నేరాల పరిధిలోకి వస్తాయి. వ్యవస్థీకృత స్వల్ప (పెట్టీ) నేరాలను అపరాధాలుగా బీఎన్ఎస్2లో అంతర్భాగం చేశారు. కులం, భాష లేదా వ్యక్తిగత గుర్తింపు కోసం ఐదుగురు లేక అంతకంటే ఎక్కువమంది హత్యకు పాల్పడితే అటువంటి వారికి జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధించవచ్చు.

**విశ్లేషణ**

- నేరానికి సంబంధించి బాధ్యుడిని చేసే వయసును ఎప్పటి మాదిరిగానే ఏడేళ్లను కొనసాగించారు. అయితే నేరానికి పాల్పడిన బాలుడి మానసిక పరిపక్వతను బట్టి ఈ వయసును 12ఏళ్ల వరకు పెంచవచ్చు. ఇది అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించే అవకాశముంది. బాలుడు/బాలిక అంటే 18 సంవత్సరాల లోపు వయస్కులని బీఎన్ఎస్2 పరిగణిస్తుంది. అయితే అన్ని నేరాలకు ఈ వయస్సు వర్తించదు. అత్యాచారం లేదా సామూహిక అత్యాచారాలకు పాల్పడిన సంఘటనల్లో ఈ వయోపరిమితి భిన్నం. అనేక నేరాలు, ప్రత్యేక చట్టాల పాక్షిక ఆచ్ఛాదన కిందికి వెళ్లాయని చెప్పక తప్పదు. చాలా కేసుల్లో ఈ రెండురకాల నేరాలకు అనుసరించే విధివిధానాలు, విధించే శిక్షలు భిన్నంగా ఉండటం గమనార్హం. అత్యాచారం, లైంగిక వేధింపులకు సంబంధించి ఐ.పి.సి.చట్టంలో పేర్కొన్న నిబంధనలనే ఇందులో కొనసాగించారు. అయితే 2013లో జస్టిస్ వర్మ కమిటీ చేసిన సిఫారసులను పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం. అత్యాచారం విషయంలో కేవలం స్త్రీపురుషుల్లో ఒకరినే నేరస్థులుగా పరి గణించకూడదని ఈ కమిటీ సిఫారసు చేసింది. అంతేకాదు భార్య అంగీకారం లేకుండా భర్త లైంగికచర్యల్లో పాల్గొనడం కూడా నేరంగా పరిగణించాలని సిఫారసు చేసింది. ఈ రెండింటిని ప్రభుత్వం పట్టించుకోలేదు. బీఎన్ఎస్2, ఇండియన్ పీనల్‌కోడ్‌లోని సెక్షన్ 377ను (పురుషులపై అత్యాచారం, జంతువులతో సంభోగం అంశాలకు సంబంధించినది) విడిచిపెట్టింది.

### ఇండియన్ పీనల్ కోడ్

భారత్‌లో ఇప్పటివరకు 1860లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం రూపొందించిన ఇండియన్ పీనల్ కోడ్ ప్రధాన నేర న్యాయ చట్టంగా కొనసాగుతూ వచ్చింది. ఇందులో పేర్కొన్న అంశాలు (ఎ) మానవ శరీరంపై దాడి, హత్య చేయడం (బి) ఆస్తుల దొంగతనం, బలత్కారంగా లాక్కోవడం (సి) చట్ట విరుద్ధంగా అల్లర్లకు పాల్పడటం (డి) ప్రజారోగ్యం, భద్రత, నైతికత, మర్యాద, మతం (ఇ) పరువునష్టం (ఎఫ్) రాజ్యానికి వ్యతిరేకంగా పాల్పడే నేరాలు. అప్పటినుంచి మనదేశంలో అవసరం వచ్చినప్పుడల్లా వీటికి కొత్త నేరాలను చేర్చడం, శిక్షల్లో మార్పులు చేయడం వంటి చర్యలను ప్రభుత్వాలు చేపడుతూ వచ్చాయి. ఐ.పి.సి.లో పేర్కొన్న కొన్ని నేరాలను, కోర్టులు తర్వాతికాలంలో నేరాలుగా పరిగణించలేదు. పరస్పర అంగీకారంతో స్వలింగ సంపర్కం, వ్యభిచారం, ఆత్మహత్యాయత్నం వంటివి ఇందుకు ఉదాహరణ. లైంగిక నేరాలు, చిన్నారులను బలవంతంగా వ్యభిచారంలోకి దించడం, మందులు, ఆహార కల్తీ, మతగ్రంథాలను అపవిత్రం చేయడం వంటి నేరాలకు తగిన శిక్షలు విధించేందుకు వీలుగా వివిధ రాష్ట్రాలు ఐ.పి.సి.లో చాలా సవరణలు చేశాయి.

### మహిళలపై లైంగిక నేరాలు

అత్యాచారం, ఎదుటివారి బాధలను చూసి ఆనందించే ప్రవృత్తి, వెంటపడి వేధించడం, మహిళ సచ్ఛీలతను శంకించడం వంటి ప్రవృత్తులను ఐ.పి.సి. నేరాలుగా పరిగణించింది. బీఎన్ఎస్2లో వీటిని యధాతథంగా కొనసాగించారు.వీటికి అదనంగా సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసుల్లో 16-18 మధ్య వయస్కులైన బాలురను కూడా మేజర్‌గా పరిగణించే నిబంధనను చేర్చారు. తప్పుడు వాగ్దానాలు చేసి ఒక మహిళతో లైంగిక చర్యకు పాల్పడటాన్ని కూడా నేరంగా పరిగణిస్తారు.

**బీఎన్ఎస్2లో తీసుకొచ్చిన మార్పులు**

**శరీరంపై దాడులు:** హత్య, ఆత్మహత్యకు పురికొల్పడం, దాడిచేసి తీవ్రంగా గాయపరచడం వంటి వాటిని ఐ.పి.సి. నేరాలుగా పరిగణించింది. బీఎన్ఎస్2 వీటిని యధాతథంగా ఉంచింది. వీటికి అదనంగా వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాదం, కొన్ని కారణాలచేత మూకదాడితో హత్యకు పాల్పడటం వంటివాటిని చేర్చింది.

**రాజద్రోహం:** బీఎన్ఎస్2 రాజద్రోహాన్ని నేరంగా పరిగణించదు. ఇందుకు బదులుగా మతాంతరీకరణకు పురికొల్పడం, సాయుధ తిరుగుబాటు, విద్రోహచర్యలు, వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడం, దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమాధికారానికి భంగం వాటిల్లజేయడం వంటివాటిని చేర్చారు. దేశ భద్రతకు భంగం వాటిల్లచేయడానికి ఆర్థిక, ఎలక్ట్రానిక్ సమాచార వ్యవస్థను వినియోగించడం, ఇందుకు సంబంధించిన పదజాల ప్రయోగం చేస్తూ మాట్లాడటం వంటి అంశాలను కూడా నేరంగా పరిగణిస్తారు.

**ఉగ్రవాదం:** దేశ సార్వభౌమత్వం, భద్రత, ఐక్యతకు, ఆర్థిక భద్రతకు భంగం వాటిల్లజేసే కార్యకలాపాలను ఉగ్రవాద చర్యలుగా బీఎన్ఎస్2 పరిగణిస్తుంది. దేశంలోని ఒక వర్గం ప్రజలపై దాడులకు పాల్పడటం కూడా ఈ చట్టం కింద నేరంగానే పరిగణిస్తారు. ఇటువంటి చర్యలకు పాల్పడినప్పుడు వ్యక్తి మరణం సంభవిస్తే అందుకు కారణమైనవారికి జీవితఖైదు లేదా మరణశిక్ష, జరిమానా విధించవచ్చు. అదేవిధంగా కేసు తీవ్రతను బట్టి ఐదేళ్ల నుంచి జీవిత ఖైదు వరకు, జరిమానా విధించవచ్చు.

**వ్యవస్థీకృత నేరాలు:** కిడ్నాప్‌లు, బలవంతపు వసూళ్లు, కాంట్రాక్ట్ హత్యలకు పాల్పడటం, భూఆక్రమణలు, ఆర్థిక స్కామ్‌లు, క్రైమ్ సిండికేట్‌కు అనుకూలంగా సైబర్ నేరాలకు పాల్పడటం వంటి వాటిని వ్యవస్థీకృత నేరాలుగా పరిగణిస్తారు. నేర తీవ్రతను బట్టి వీటికి శిక్షలు విధిస్తారు. ఈ కార్యకలాపాలు ఒక వ్యక్తి మరణానికి కారణమైతే రూ.10లక్షల వరకు జరిమానాతో పాటు మరణశిక్ష లేదా జీవితఖైదు విధించవచ్చు. నేరం అంతకంటే తక్కువస్థాయిలో ఉన్నప్పుడు ఐదేళ్ల నుంచి జీవితఖైదు వరకు శిక్షతో పాటు రూ.ఐదులక్షల జరిమానా విధించవచ్చు.

**సామూహిక హత్యాకాండ:** ఐదు లేక అంతకంటే ఎక్కువమంది వ్యక్తులు మతం, భాష, కులం లేదా వ్యక్తిగత నమ్మకాల వంటి కొన్ని ప్రత్యేక కారణాల నేపథ్యంలో జరిపిన దాడిలో మరణాలు లేదా తీవ్రంగా గాయపడటం సంభవించడాన్ని బీఎన్ఎస్2 నేరంగా పరిగణిస్తుంది. ఇందుకు శిక్ష జీవిత ఖైదు లేదా మరణశిక్ష.

**సుప్రీంకోర్టు తీర్పులు:** బీఎన్ఎస్2 కొన్ని సుప్రీంకోర్టు తీర్పులను సుస్థిరం చేసింది. వ్యభిచారాన్ని నేరంగా పరిగణించకపోవడం, జీవితఖైదీ హత్య లేదా హత్యాయత్నం చేసినప్పుడు అతనికి జీవిత ఖైదుకు అదనంగా మరణశిక్ష కూడా విధించేందుకు బీఎన్ఎస్2 వీలు కల్పిస్తుంది.

మిగతా రేపటి నిపుణలో...

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్



### విద్య, ఉద్యోగ సమాచారం

#### సీనియర్ రెసిడెంట్లు...

**న్యూఢిల్లీలోని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్, అటల్ వాజ్‌పేయీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 140
- పోస్టులు: సీనియర్ రెసిడెంట్
- విభాగాలు: ట్రాన్స్‌ఫ్యూజన్, కార్డియాక్ అనస్థీషియా, పాథాలజీ, ఫార్మకాలజీ తదితరాలు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 29
- వెబ్‌సైట్: https://rmlh.nic.in

#### ఎన్ఎల్‌సీ లిమిటెడ్‌లో...

**ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 4
- పోస్టులు: డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సేఫ్టీ)
- అర్హతలు, ఎంపిక, దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: www.nlcindia.in

#### జాబ్ ఓరియంటెడ్ కోర్సులు..

**కేంద్ర విద్యుత్ శాఖ పరిధిలోని నేషనల్ పవర్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది జాబ్ ఓరియంటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- కోర్సులు: పీజీ డిప్లొమా కోర్స్ ఇన్ పవర్ ప్లాంట్ ఇంజినీరింగ్, పీజీ డిప్లొమా ఇన్ కోర్సు రెన్యుబుల్ ఎనర్జీ అండ్ గ్రిడ్ ఇంటర్‌ఫేజ్ టెక్నాలజీస్, పోస్ట్ డిప్లొమా కోర్స్ ఇన్ పవర్ ప్లాంట్ ఇంజినీరింగ్
- కోర్సుల కాల వ్యవధి: ఏడాది
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: https://npti.gov.in

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- (గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, టీఎస్ ఎంసెట్ 2024 ప్రత్యేకం కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఆహారంలో ప్రొటీన్ల లోపం వల్ల కలిగే వ్యాధి?




**1. కింది వాటిలో సరైన జతను గుర్తించండి.**
1) తల్లివేరు – సమాంతర ఈనెల వ్యాపనం
2) తల్లివేరు – జలాకార ఈనెల వ్యాపనం
3) పీచువేర్లు – జలాకార ఈనెల వ్యాపనం
4) పీచువేర్లు – ద్విదళ బీజాలు

**2. స్వల్ప రాత్రికాల పంటకు ఉదాహరణ?**
1) జొన్న 2) పత్తి
3) సోయా చిక్కుడు 4) గోధుమ

**3. జతపరచండి.**
ఎ. తేనెటీగలు 1. అక్వాకల్చర్
బి. పట్టుపురుగులు 2. ఎపీ కల్చర్
సి. చేపలు 3. సెరీ కల్చర్
1) ఎ-3, బి-1, సి-2
2) ఎ-3, బి-2, సి-1
3) ఎ-2, బి-3, సి-1
4) ఎ-1, బి-2, సి-3

**4. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. పాలలోని నీటి శాతం 10 – 20 శాతం
బి. జున్నుపాలు పసుపు రంగులో ఉండటానికి కారణం లాక్టోబాసిల్లస్ బ్యాక్టీరియా
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**5. కింది వాటిలో శైవలానికి ఉదాహరణ?**
ఎ. కుక్కగొడుగు బి. క్లామిడోమోనాస్
సి. సైకస్ డి. చిక్కుడు
1) బి 2) ఎ, బి
3) సి 4) సి, డి

**6. ద్విదళ బీజ మొక్కల లక్షణం?**
ఎ. తల్లివేరు వ్యవస్థను కలిగి ఉంటుంది
బి. జాలాకాల ఈనెల వ్యాపనం ఉంటుంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**7. కింది వాటిలో గుల్మము రకం?**
ఎ. గన్నేరు బి. గులాబీ
సి. మిరప డి. ఆవ
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, సి 4) బి, డి

**8. కింది వాటిలో ద్వివార్షిక మొక్క?**
1) గోధుమ 2) బెండ
3) క్యారెట్ 4) వరి

**9. కింది వాటిలో చలికాలంలో పూచే పూలు?**
1) చామంతి 2) కనకాంబరాలు
3) మల్లెలు 4) పైవన్నీ

**10. వెల్లుల్లి మొక్కలో జీర్ణకోశ వ్యాధుల చికిత్సకు ఉపయోగపడే భాగం?**
1) ఆకులు 2) పాయుగర్భం
3) గింజలు 4) బెరడు

**11. గుబురు వేరు వ్యవస్థ కలిగిన మొక్కలు ?**
ఎ. వరి బి. చిక్కుడు
సి. వేప డి. మొక్కజొన్న
1) బి 2) బి, సి
3) ఎ, డి 4) పైవన్నీ

**12. వేర్ల ద్వారా శాఖీయోత్పత్తి జరిపేది?**
ఎ. కరివేపాకు బి. రణపాల
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**13. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. నిష్కాంతి దశలో $CO_2$ క్షయకరణం చెంది గ్లూకోజ్ ఏర్పడుతుంది
బి. కిరణజన్య సంయోగక్రియ ఒక కాంతి రసాయన చర్య
సి. కిరణజన్య సంయోగ క్రియలో $H_2O$ విచ్ఛిత్తి చెంది వాతావరణంలోకి $CO_2$ విడుదల చేయబడుతుంది
1) బి 2) ఎ, బి
3) ఎ, సి 4) పైవన్నీ

**14. లైంగిక ప్రత్యుత్పత్తిలో అనావశ్యక భాగం?**
1) రక్షక పత్రావళి 2) కేసరావళి
3) అండకోశం 4) పైవన్నీ

**15. కింది వాటిలో సరైనది ఏది?**
ఎ. మొక్కల్లో ద్విఫలదీకరణ, త్రిసంయోగం జరుగుతుంది
బి. శీతాకాలంలో పండే పంటలను ఖరీఫ్ పంటలు అంటారు
1) బి 2) ఎ
3) ఎ, బి 4) ఏదీకాదు

**16. మొక్కల్లో కొత్త ఆకులు, పుష్పాలు వేగంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడే పోషక పదార్థం?**
1) పొటాషియం 2) పాస్పరస్
3) నత్రజని 4) పైవన్నీ

**17. కింది వాటిలో సరికానిది ఏది?**
ఎ. కృత్రిమంగా గుడ్లను పొదిగించే ఇంక్యుబేటర్స్
బి. తేనెటీగల్లో మగ ఈగలను డ్రోనులు అంటారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**18. గుర్రానికి ఏర్పడే శ్వాశత దంతాల సంఖ్య?**
1) 32 2) 26
3) 42 4) 28

**19. పశువుల్లో గొంతువాపు వ్యాధికి నివారణ?**
1) ట్రిక్విన్ ఇంజక్షన్ 2) బెర్నిల్ ఇంజక్షన్
3) హెచ్-ఎస్ టీకా 4) పైవన్నీ

**20. తేనెటీగల్లో మకరందాన్ని, పరాగరేణువులను సేకరించేవి?**
1) రాణి ఈగ 2) డ్రోనులు
3) కూలీ ఈగలు 4) ఏదీకాదు

**21. రైజోబియం అనే బ్యాక్టీరియా ఉండే వేర్లను కలిగిన మొక్క?**
1) కరివేపాకు 2) చిక్కుడు
3) మద్రి 4) మామిడి

**22. దీనిలోని షెడ్యూలు-1 ప్రకారం అడవి జంతువులను వేటాడటం, విక్రయించడం నేరం?**
1) వన్యప్రాణి పరిరక్షణ చట్టం 1971
2) వన్యప్రాణి పరిరక్షణ చట్టం 1991
3) వన్యప్రాణి పరిరక్షణ చట్టం 1981
4) వన్యప్రాణి పరిరక్షణ చట్టం 1961

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.2 | 2.4 | 3.3 | 4.4 |
| 5.1 | 6.3 | 7.2 | 8.3 |
| 9.1 | 10.2 | 11.3 | 12.1 |
| 13.2 | 14.1 | 15.2 | 16.3 |
| 17.4 | 18.3 | 19.3 | 20.2 |
| 21.2 | 22.1 | | |

**1. క్యాన్సర్‌ను నివారించే ఆహార పదార్థాలు ?**
1) కెరోటి నాయిడ్లు
2) యాంటీ ఆక్సిడెంట్స్
3) లైకోపీన్స్ 4) లిపిడ్స్

**2. ఇంగువ మొక్కలోని ఏ భాగం?**
1) కాయ 2) విత్తనం
3) స్రావం 4) బెరడు

**3. రోగ నిరోధక శక్తిని పెంచే విటమిన్?**
1) విటమిన్-ఎ 2) విటమిన్-బి
3) విటమిన్-డి 4) విటమిన్-సి

**4. టమాటలో అధికంగా ఉండే విటమిన్?**
1) విటమిన్-ఎ 2) విటమిన్-బి
3) విటమిన్-సి 4) విటమిన్-డి

**5. రక్త శుద్ధికి తోడ్పడే ఆహార పదార్థం?**
1) బంగాళదుంప 2) చిలగడదుంప
3) చేమదుంప 4) క్యారెట్

**6. డ్రైఫ్రూట్స్ ఖరీదుగా ఉండటానికి కారణం?**
1) కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పెరుగుతాయి
2) ఎక్కువ పరిమాణంలో లభించవు
3) రవాణా ఖర్చు అధికం
4) పైవన్నీ

**7. చికోరి ఏ వ్యవస్థకు మేలు చేస్తుంది?**
1) జీర్ణ వ్యవస్థ 2) రక్త ప్రసరణ వ్యవస్థ
3) 1, 2 4) విసర్జక వ్యవస్థ

**8. ఖాళీ కడుపుతో అరటి పండును తింటే?**
1) రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది
2) రక్తంలో చక్కెరస్థాయి తగ్గుతుంది
3) రక్త ప్రసరణ పెరుగుతుంది
4) రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది

**9. మెంతులు మొక్కలోని ఏ భాగం?**
1) వేరు 2) కాయలు
3) గింజలు 4) ఆకులు

**10. అరటిపండులోని చక్కెర ప్రభావం తగ్గించడానికి ఆహారంలో ఏ పదార్థాలు తీసుకోవాలి?**
1) పిండి పదార్థాలు 2) మాంసకృత్తులు
3) గ్లూకోజ్ 4) కొవ్వులు

**11. పీచు పదార్థాలు లభించే ఆహారం?**
1) బీరకాయ 2) బెండకాయ
3) చిలగడ దుంప 4) పైవన్నీ

**12. ఫలాలను, కూరగాయలను తినడం వల్ల స్కర్వీ వ్యాధిని నివారించవచ్చని తెలిపింది?**
1) లెవోయిజర్ 2) కాస్మిర్ ఫంక్
3) జేమ్స్‌లిండ్ 4) లూయీ పాశ్చర్

**13. కొవ్వు పదార్థాల పరీక్షకు కావలసింది?**
1) తెల్ల కాగితం 2) అయోడిన్
3) సోడియం హైడ్రాక్సైడ్
4) కాపర్ సల్ఫేట్

**14. అయోడిన్‌ను ఏ పరీక్షకు ఉపయోగిస్తారు?**
1) ప్రొటీన్ల పరీక్ష
2) పిండి పదార్థాల పరీక్ష
3) కొవ్వుల పరీక్ష
4) ఖనిజ లవణాల పరీక్ష

**15. ఎలుకల నివారణకు ఉపయోగించే మందు?**
1) పెన్సిలిన్ 2) జింక్ ఫాస్ఫైడ్
3) వార్ఫరిన్ 4) 2, 3

**16. ధాన్యం నిల్వ చేసే ప్రదేశాల్లో చీడ పురుగుల నివారణకు ఉపయోగించే కీటక నాశక పదార్థం?**
1) డీడీటీ 2) మలాథియాన్
3) 1, 2 4) పైరిథ్రిన్

**17. పొడ బారించే పద్ధతిలో కీటకాలను నాశనం చేయడానికి ఉపయోగించే రసాయన పదార్థం?**
1) ఇథైలిన్ డైబ్రోమైడ్
2) అల్యూమినియం ఫాస్ఫైట్
3) 1, 2 4) జింక్ ఫాస్ఫైట్

**18. ఏ సంవత్సరంలో జేమ్స్‌లిండ్ స్కర్వీ వ్యాధి నివారణకు తాజా ఫలాలను, కూరగాయలను తినటం వల్ల నయం చేయవచ్చని కనుగొన్నారు?**
1) 1652 2) 1752
3) 1852 4) 1952

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.1 | 2.3 | 3.4 | 4.3 |
| 5.2 | 6.4 | 7.3 | 8.1 |
| 9.2 | 10.2 | 11.4 | 12.3 |
| 13.1 | 14.2 | 15.4 | 16.3 |
| 17.3 | 18.2 | | |

**1. ఆకు కూరలకు సంబంధించి కింది వాటిలో సరైనది?**
1) వీటిలో ఐరన్ ఉంటుంది
2) రక్తకణాలు, రక్తం ఉత్పత్తికి తోడ్పడతాయి
3) విటమిన్ – ఎ తోపాటు పీచు పదార్థాలు ఉంటాయి
4) పైవన్నీ సరైనవే

**2. గుడ్డు సంపూర్ణ ఆహారమే కానీ దీనిలో ఏవి లోపించి ఉంటాయి?**
1) పిండి పదార్థం 2) మాంసకృత్తులు
3) కొవ్వులు 4) 2, 3

**3. అత్యధిక ప్రొటీన్లు దేనిలో ఉంటాయి?**
1) చిక్కుడు 2) సోయా చిక్కుడు
3) బఠాణీ 4) వేరుశనగ

**4. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన సంవత్సరం?**
1) 2002, ఫిబ్రవరి 2 2) 2002, జనవరి 2
3) 2003, జనవరి 2 4) 2004, జనవరి 2

**5. పుట్టిన ప్రతి పిల్లవాడికి ఏ హక్కు ఉంటుంది?**
1) ఆరోగ్యంగా జీవించే హక్కు
2) పౌష్టికాహారం పొందే హక్కు
3) 1, 2 4) ప్రేమించే హక్కు

**6. ఆహారంలో ప్రొటీన్ల లోపం వల్ల కలిగే వ్యాధి?**
1) మరాస్మస్ 2) క్వాషియోర్కర్
3) స్థూలకాయత్వం 4) రికెట్స్

**7. కింది వాటిలో ప్రొటీన్స్, క్యాలరీస్ రెండింటి లోపం వల్ల కలిగే వ్యాధి?**
1) క్వాషియోర్కర్ 2) వర్ణాంధత్వం
3) మరాస్మస్ 4) స్థూలకాయత్వం

**8. శరీరంలో అధిక కొవ్వు నిల్వ చేసే భాగం?**
1) ఎడిపోజ్ కణజాలం 2) కాలేయం
3) మూత్ర పిండాలు 4) హృదయం

**9. ఎన్ని నక్షత్రాలు ఉన్న రిఫ్రిజిరేటర్లు తక్కువ విద్యుత్‌ను ఉపయోగించుకుంటాయి?**
1) 2 2) 3 3) 4 4) 5

**10. ప్రొటీన్స్ ఎక్కువగా ఏ కుటుంబపు మొక్కల్లో ఉంటాయి?**
1) మోరేసి 2) మాల్వేసి
3) ఫాబేసి 4) అనకార్డియేసి

**11. సాలడ్ అనే పదం సాలటా అనే లాటిన్ పదం నుంచి వచ్చింది. సాలటా అంటే?**
1) పప్పు 2) ఉప్పు
3) తుప్పు 4) ముప్పు

**12. జతపరచండి.**
1. చికోరి ఎ. పిండిపదార్థం
2. బీట్‌రూట్ బి. ఎండు పళ్లు
3. ఉప్పు సి. సుగంధ ద్రవ్యం
4. లవంగం డి. ఖనిజం
5. కిస్‌మిస్ ఇ. జీర్ణం
1) 1-ఇ, 2-ఎ, 3-డి, 4-సి, 5-బి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
3) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి, 5-ఇ
4) 1-సి, 2-డి, 3-ఇ, 4-బి, 5-ఎ

**13. జతపరచండి.**
1. కార్బోహైడ్రేట్లు ఎ. నూనెమరక
2. ప్రొటీన్లు బి. అయోడిన్
3. లిపిడ్లు సి. ముదురు నీలిరంగు
4. విటమిన్లు డి. తృణ ధాన్యాలు
5. పీచు పదార్థం ఇ. తక్కువ పరిమాణం
1) 1-బి, 2-ఎ, 3-సి, 4-ఇ, 5-డి
2) 1-బి, 2-సి, 3-ఎ, 4-ఇ, 5-డి
3) 1-ఇ, 2-ఎ, 3-డి, 4-సి, 5-బి
4) 1-సి, 2-డి, 3-ఇ, 4-బి, 5-ఎ

**14. జతపరచండి.**
1. కార్బోహైడ్రేట్లు ఎ. నెయ్యి
2. ప్రొటీన్లు బి. బంగాలదుంప
3. లిపిడ్లు సి. కందిపప్పు
4. విటమిన్లు డి. బీరకాయ
5. పీచు పదార్థం ఇ. నిమ్మ, ఉసిరి
1) 1-బి, 2-ఎ, 3-సి, 4-ఇ, 5-డి
2) 1-బి, 2-సి, 3-ఎ, 4-ఇ, 5-డి
3) 1-ఇ, 2-ఎ, 3-డి, 4-సి, 5-బి
4) 1-సి, 2-డి, 3-ఇ, 4-బి, 5-ఎ

**15. జతపరచండి.**
1. క్యాబేజీ ఎ. మొగ్గ
2. ఇంగువ బి. రిసెన్
3. ఉల్లి సి. భూగర్భ కాండం
4. చెరకు డి. కాండం
5. క్యారెట్ ఇ. వేరు
1) 1-బి, 2-ఎ, 3-సి, 4-ఇ, 5-డి
2) 1-బి, 2-సి, 3-ఎ, 4-ఇ, 5-డి
3) 1-ఇ, 2-ఎ, 3-డి, 4-సి, 5-బి
4) 1-సి, 2-డి, 3-ఇ, 4-బి, 5-ఎ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.4 | 2.1 | 3.2 | 4.3 |
| 5.3 | 6.2 | 7.3 | 8.1 |
| 9.4 | 10.3 | 11.2 | 12.1 |
| 13.2 | 14.3 | 15.4 | |

స్రవంతి
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్